కృత్రిమ అవయవాల పంపిణీ స్ఫూర్తిదాయకం

● గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

కృత్రిమ అవయవాలు పొందిన దివ్యాంగులతో గవర్నర్ శివప్రతాప్ శుక్లా

గోషామహల్, మే 3 (ఆంధ్రజ్యోతి) : నారాయణ సేవా సంస్థాన్ సేవలు ఆదర్శంగా నిలుస్తాయని, వివిధ కారణాలతో కాళ్లు, చేతులు కోల్పోయిన అభాగ్యులకు కృత్రిమ అవయవాలు అందించి, వారికి కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు చేస్తున్న కృషి మరువలేనిది రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. ఎగ్జిబిషన్ మైదానంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ మంత్రి టీజీ భరత్‌తో కలిసి 745 మందికి 815 కృత్రిమ అవయవాలను అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఒకేసారి ఇంతమందికి నారాయణ సేవా సంస్థాన్ అండగా నిలవడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ట్రస్టీ డైరెక్టర్ దేవేంద్ర చౌబీసా, రాహుల్, సత్య భూషణ్ జై, భగవాన్ ప్రసాద్, మహేంద్ర అగర్వాల్, గోవింద్ రాఠీ, అశోక్ పారెచా, వర్ధమాన్ బ్యాంకుకు చెందిన మహేంద్ర గోల్చా, ప్రేమ్ ప్రకాష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ఇస్కాన్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

అబిడ్స్ ఇస్కాన్ దేవాలయంలో మామిడి పండ్లతో దేవతామూర్తుల అలంకరణ

గోషామహల్ మే 3 (ఆంధ్రజ్యోతి) : అబిడ్స్ ఇస్కాన్ దేవాలయం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దేవతామూర్తులను 5వేల మామిడి పండ్లతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ సెక్రటరీ శంభు వైష్ణవ దాస్ మాట్లాడుతూ 1976లో ఇస్కాన్ దేవాలయాన్ని ప్రారంభించారని, 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేసవిలో విరివిగా దొరికే రకరకాల మామిడి పండ్లతో రాధాకృష్ణ, జగన్నాథ, బాలదేవ్, సుభద్రా దేవి దేవతామూర్తులను అలంకరించి భక్తులకు దర్శనం కల్పించామని తెలిపారు.

వృథాగా తాగునీరు

పలు ప్రాంతాల్లో పైపులైన్ల లీకేజీలు

- ఫిర్యాదు చేసినా స్పందించని వాటర్ బోర్డు అధికారులు, సిబ్బంది
- టోకెన్ నెంబర్లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న వైనం
- వేసవిలో నీటి ఇబ్బందులు పట్టేదెవరికి?

హైదరాబాద్ సిటీ, మే3 (ఆంధ్రజ్యోతి) : ప్రగతినగర్‌లోని అలీఫ్ జంక్షన్ వద్ద పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథా పోతోంది. ప్రజలు రెండు నెలల క్రితం వాటర్ బోర్డు స్థానిక సిబ్బందికి ఫిర్యాదు చేయగా పట్టించుకోలేదు. దాంతో వాటర్‌బోర్డు కస్టమర్ కేర్ సెంటర్‌కు ఫిర్యాదు చేస్తే టోకెన్ నెంబర్ 6130ను జారీ చేశారు. కానీ సమస్యను పరిష్కరించలేదు. నాలుగు రోజుల క్రితం మళ్లీ ఫిర్యాదు చేస్తే 2051 మరో టోకెన్ నెంబర్ జారీ చేశారు. లీకేజీ అరికడతారో లేదో చూడాల్సి ఉన్నది. ఈ విధంగా నగరంలోని పలు ప్రాంతాల్లో వాటర్ బోర్డు పైపులైన్లు లీకేజీ అవుతున్నాయి. గ్రేటర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పాత పైపులైన్లు ఉన్నాయి. ముఖ్యంగా కోర్‌సిటీలో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన పైపులు ప్రెషర్ తట్టుకోవడం లేదు. పాత పైపులైన్లు ఉన్న ప్రాంతాల్లో ఎక్కువ మరమ్మతులు వస్తున్నాయి. పైపులైన్లు పగిలినప్పుడు, లీకేజీలు ఏర్పడినప్పుడు మాత్రమే కొత్త పైపులైన్ ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారు. మిగతా ప్రాంతాన్ని అలాగే వదిలేస్తున్నారు. దీంతో ఏదో ఒక ప్రాంతంలో పైపులైన్ లీకేజీలు ఏర్పడుతున్నాయి.

యాకుత్‌పురాలో వాల్వ్ గేట్ ద్వారా వృథాగా పోతున్న నీరు

లైన్‌మెన్ల అజాగ్రత్తతోనే..

వివిధ ప్రాంతాలకు నీటి సరఫరా చేసే క్రమంలో లైన్‌మెన్లు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం కూడా పైపులు లీకేజీ అవుతున్నట్లు తెలుస్తోంది. నీటి సరఫరా సమయంలో సామర్థ్యం కంటే వాల్వ్‌లు ఎక్కువగా తిప్పడంతో ఉధృతి పెరిగి పైపులైన్‌లు పగులుతున్నాయని గుర్తించారు. ఏ ప్రాంతంలో ఎంత మేర తిప్పాలో వారికి అవగాహన ఉండాల్సి ఉన్నది.

వేసవిలో తాగునీటి ఇబ్బందులు

వేసవిలో నీళ్ల కోసం నగరంలోని పలు ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. భూగర్భ జలాలు పడిపోవడంతో బోర్లు పోయడం లేదు. ఇళ్లు, అపార్ట్‌మెంట్‌వాసులకు వాటర్‌బోర్డు సరఫరా చేసే నీరే ఆధారమవుతోంది. కొన్ని ప్రాంతాల్లో నీళ్లు సరిపోకపోవడంతో అదనంగా ట్యాంకర్లు బుకింగ్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో నీరు వృథా కాకుండా అధికారులు ఎప్పటికప్పుడు లీకేజీలను అరికట్టాల్సి ఉన్నది.. కానీ క్షేత్రస్థాయి సిబ్బంది పరిశీలించడం లేదు. ఫిర్యాదులను పరిష్కరించడం లేదు. ఒకసారి ఫిర్యాదు చేస్తే ఒక టోకెన్ నెంబర్.. మరోసారి ఫిర్యాదు చేస్తే మరో టోకెన్ నెంబర్ ఇచ్చి నెలల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారు. నీటి లీకేజీని నిర్ణీత గడువులోపు పరిష్కరించని అధికారులపై జరిమానాలు విధించాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే తగిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

పీర్జాదిగూడ నర్సింహారెడ్డి కాలనీలో రోడ్డుపై పారుతున్న పైపులైన్ లీకేజీ నీరు

పలు ప్రాంతాల్లో నీటి లీకేజీలు ఇలా..

- పీర్జాదిగూడ ఏరియాలోని నరసింహారెడ్డి కాలనీలో పైపులైన్ లీకేజీ ఏర్పడి నాలుగు రోజులుగా తాగునీరు వృథాగా పోతోంది.
- యాకుత్‌పురాలోని ఎస్ఆర్‌టీకాలనీలో గల జవహర్ హైస్కూల్ వద్ద పైపులైన్ గేట్‌వాల్ నుంచి నీరు చిమ్ముతోంది.
- నాచారం మెయిన్ రోడ్డులోని సుప్రభాత్ టిఫిన్స్ దగ్గర పైపు పగిలి వారం రోజులుగా లీకేజీ అవుతోంది.
- ఉప్పల్‌లోని రామంతాపూర్ సెక్షన్ పరిధిలో తాగునీరు వృథా పోతోంది. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేస్తే 7956, 1291, 8877 టోకెన్ నెంబర్లు ఇచ్చారు. కానీ సమస్య పరిష్కరించడం లేదు.

ఈవీ చార్జింగ్.. ఏసీ.. ఒకేసారి ఆన్ చేయొద్దు

- గీజర్ తదితర వాటిని దశల వారీగా వినియోగించాలి
- వేసవిలో అధిక లోడ్‌తోనే విద్యుత్ ప్రమాదాలు
- గృహ వినియోగదారులకు టీజీఎస్పీడీసీఎల్ అవగాహన

గచ్చిబౌలి ఏడీఈ శివకృష్ణ ప్రసాద్

హైదరాబాద్ సిటీ, మే 3 (ఆంధ్రజ్యోతి) : వేసవిలో షార్ట్ సర్క్యూట్ ప్రమాదాల నివారణ, ఎలక్ట్రిక్ వాహనాలకు చార్జింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) వినియోగదారుల్లో అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోంది. పలు భవనాల్లో ప్యానల్ బోర్డు వద్ద వైరింగ్ సరిగా లేకపోవడం, అధికలోడ్ వినియోగం, వైరింగ్ సామర్థ్యం తనిఖీ లేకుండా ఈవీ చార్జింగ్ వినియోగించడంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ముందస్తు చర్యలు తీసుకుంటే చాలావరకు ప్రమాదాలు నివారించుకోవచ్చని గచ్చిబౌలి ఏడీఈ పి.శివ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఆయన మాటల్లోనే..

ఎలక్ట్రిక్ యంత్రాల వాడకం పెరడగం వల్లే..

15-20 ఏళ్ల క్రితం లైట్లు, ప్యాన్లు, టీవీ, రిఫ్రిజిరేటర్ ఇలా కొన్ని పరికరాలకు అవసరమైన వైరింగ్ చేసేవారు. కానీ ఇప్పుడు ప్రతీ ఇంట్లో 2-3 ఏసీలు, 7 కిలోవాట్ల నుంచి 15 కిలోవాట్ల వరకు ఈవీ చార్జర్లు, గ్యాస్ కొరత వల్ల ఇండక్షన్ స్టవ్‌లు పెద్ద సంఖ్యలో వాడుతున్నారు. గతంతో పోల్చితే గృహాల్లో ఎలక్ట్రికల్ పరికరాల వినియోగం రెండు, మూడింతలు పెరిగింది.

లోడ్ పడకుండా చూసుకోవాలి

ఈవీ చార్జర్లు అధికలోడ్ తీసుకుంటాయి. ఈవీ చార్జింగ్ సమయంలో ఏసీ, గీజర్‌ను ఆన్ చేయకపోవడం మంచిది. అధిక లోడ్ కల్గిన ఎలక్ట్రికల్ పరికరాల వినియోగంలో కొన్ని నిమిషాల గ్యాప్ ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా సింగిల్ ఫేస్ కనెక్షన్లతో కొంతమంది ద్విచక్రవాహనాలకు ఈవీ చార్జింగ్ పెడుతున్నారు. ఇలా చేయడంతో వైరింగ్‌పై ఎక్కువ ఒత్తిడి పడి ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. ఇళ్లలో ఒకేసారి ఎక్కువ లోడ్ కల్గిన ఈవీ చార్జింగ్, ఇండక్షన్ స్టవ్, ఏసీలు అన్నీ ఒకేసారి ఆన్‌లో ఉండకుండా చూసుకోవాలి. ఈవీ చార్జింగ్ రాత్రంతా పెట్టి వదిలేయకుండా 90 శాతం వరకు చేస్తే మంచిది. ఒక ఇంట్లో ఎక్కువ సంఖ్యలో ఏసీలు ఉంటే అన్నీ ఏసీలు ఒకేసారి ఆన్ చేయకుండా 15-30 నిమిషాల గ్యాప్ ఉండేలా చూసుకోవాలి.

తీగల సామర్థ్యాన్ని చెక్ చేయించుకోవడం మంచిది

లోడ్ పెరిగినప్పుడు తీగలు వేడెక్కి షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగే అవకాశాలున్నాయి. ముఖ్యంగా మల్టీ స్టోర్డ్ భవనాల్లో ఒక్కో ఫ్లాట్‌లో 2-3 ఏసీలు ఉండటం వల్ల ప్రమాదం మరింత పెరుగుతుంది. వేసవి ముందు లోడ్‌కు తగినట్లుగా విద్యుత్ తీగలు సామర్థ్యాన్ని ఎలక్ట్రీషియన్లతో తనిఖీ చేయించుకుంటే లోపాలను సరిచేసుకునే వీలుంటుంది.

కార్యక్రమంలో లంగ్ స్ర్కీనింగ్ ప్యాకేజ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్లు

ఊపిరితిత్తుల ఆరోగ్యంపై కాలుష్య ప్రభావం

హైదరాబాద్ సిటీ, మే 3 (ఆంధ్రజ్యోతి) : పెరుగుతున్న కాలుష్యం, జీవనశైలిలో మార్పులు ఊపిరితిత్తుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వైద్యులు పేర్కొన్నారు. హైటెక్ సిటీ మెడికవర్ హాస్పిటల్స్ పల్మనాలజీ విభాగం ఆధ్వర్యంలో బ్రీత్ ఈసీ పేరిట 5కే రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిరాధాకృష్ణ ఉచిత లంగ్ స్ర్కీనింగ్ ప్యాకేజ్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్వాస సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పల్మనాలజిస్టు రఘుకాంత్ మాట్లాడుతూ ఇప్పుడు సాధారణంగా కనిపిస్తున్న జలుబు, దగ్గు అన్ని వయస్సుల వారిని ప్రభావితం చేస్తున్నాయని, వీటిని నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పల్మనాలజిస్టులు రాజ మనోహర్, మేఘన సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాల వైద్యులపై నమ్మకం సడలొద్దు

● ట్విన్ సిటీస్ వెటర్నరీ అసోసియేషన్



సమావేశంలో మాట్లాడుతున్న ట్విన్ సిటీస్ వెటర్నరీ అసోసియేషన్ ప్రతినిధులు

బంజారాహిల్స్, మే 3 (ఆంధ్రజ్యోతి) : పెంపుడు జంతువుల సంరక్షణలో నిమగ్నమైన వైద్యులపై ఇటీవల జరుగుతున్న ప్రచారం పట్ల పెట్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ట్విన్ సిటీస్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో పవిత్రమైన వృత్తిలో ఉండి మూగజీవాలకు సేవ చేస్తున్నామని, కొన్ని పరిణామాలు పెట్స్ పేరెంట్స్, వైద్యులకు మధ్య ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని వారు పేర్కొన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్లు నిహారిక, కాదంబరి మాట్లాడుతూ ఇటీవల ఒక పెట్ కేర్ ఆసుపత్రికి సంబంధించిన వివాదంపై ప్రభుత్వ యంత్రాంగం, అధికారిక సంస్థలు విచారణ జరుపుతున్నాయన్నారు. పూర్తి స్థాయి నిజానిజాలు బయటకు రాకముందే వైద్యులను తప్పుపట్టడం సరికాదని కోరారు. ప్రమాదాలు జరిగినప్పుడు లేదా శస్త్రచికిత్సల సమయంలో తక్షణమే రక్తం అందుబాటులో ఉండాలని, కానీ ప్రస్తుతం పెట్స్ కోసం ప్రత్యేక బ్లడ్ బ్యాంకుల సదుపాయం తగినంతగా లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్స్ పేరెంట్స్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి డాగ్ బ్లడ్ డొనేషన్ గ్రూప్స్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆక్సీజన్ మాస్కులతో నిరసన

● కేబీఆర్ పార్కు చుట్టూ ఫ్లై ఓవర్ నిర్మించొద్దని వాకర్స్ ప్రదర్శన

బంజారాహిల్స్, మే 3 (ఆంధ్రజ్యోతి) : చెట్లు నరికివేస్తే ప్రాణవాయువు ఎక్కడి నుంచి వస్తుందని పర్యావరణ ప్రేమికులు, వాకర్లు ప్రశ్నించారు. అభివృద్ధి అంటే ప్రకృతికి విరుద్ధంగా వెళ్లడం కాదనేది ప్రభుత్వం తెలుసుకోవాలని సూచించారు. బంజారాహిల్స్ కేబీఆర్ పార్కు చుట్టూ నిర్మించనున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లను నిరసిస్తూ వారు ఆదివారం పార్కు ప్రధాన గేటు వద్ద ఆక్సీజన్ మాస్కులు ధరించి నిరసన తెలిపారు. సేవ్ కేబీఆర్ పార్కు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకుడు విజయ్ మల్లంగి మాట్లాడుతూ ఫ్లై ఓవర్ల నిర్మాణం వల్ల వర్షం నీరు భూమిలోకి వెళ్లే అవకాశం ఉండదన్నారు. నగరానికి ప్రాణవాయువును అందిస్తున్న కేబీఆర్ చుట్టూ ఇలాంటి నిర్మాణాలు రావడం వల్ల ప్రకృతి పూర్తి విధ్వంసమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణవేత్తలు శ్రీనివాస్‌రెడ్డి, అంబిక మాట్లాడుతూ ఎంతో మందికి నీడనిస్తున్న చెట్లను దారుణంగా కొట్టేస్తున్నారని, కేబీఆర్ పార్కు చుట్టూ నిర్మించనున్న ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రుచిత్. నటాషా, కాజల్, వివేక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మకుంటపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

- కోర్టును తప్పుదోవ పట్టిస్తున్న హైడ్రా కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎడ్ల సుధాకర్‌రెడ్డి

రాంనగర్, మే 3 (ఆంధ్రజ్యోతి) : బతుకమ్మకుంటపై తప్పుడు ప్రచారం చేస్తూ కోర్టును తప్పుదోవ పట్టిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని బతుకమ్మకుంట స్థల యజమానిగా పేర్కొంటున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బతుకమ్మకుంటపై తాను తప్పుడు పత్రాలు చూపిస్తున్నానని రంగనాథ్ చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. బతుకమ్మకుంట వివాదం కోర్టులో కొనసాగుతుండగా రంగనాథ్ ప్రెస్‌మీట్ పెట్టి లేని చెరువు ఉన్నట్లు చెప్పడం ప్రభుత్వ, కోర్టు నిబంధనలకు విరుద్ధమన్నారు. ఇండియన్ సర్వీసెస్ ప్రవర్తన నియమాల ఉల్లంఘనలపై రాష్ట్ర డీజీపీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఐఏఎస్ అధికారుల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. బాగ్‌అంబర్‌పేట గ్రామంలోని సర్వే నెంబర్ 561/1లోని ఏడు ఎకరాలకు సంబంధించిన అన్ని పత్రాలు తన వద్ద ఉన్నాయని, వాటిని కోర్టులో సబ్‌మిట్ చేశానని తెలిపారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే రంగనాథ్‌పై పరువు నష్టం దావా వేస్తానని ఆయన హెచ్చరించారు.

రోడ్డుపై బర్త్‌డే వేడుకలు.. యువకులపై కేసు నమోదు

రోడ్డుపై అర్ధరాత్రి పుట్టిన రోజు వేడుకలు జరుపుకొన్న యువకులు

దిల్‌సుఖ్‌నగర్, మే 3 (ఆంధ్రజ్యోతి) : చైతన్యపురి పరిధిలోని చిత్తారమ్మ ఆలయం సమీపంలో శనివారం అర్ధరాత్రి పలువురు యువకులు హంగామా చేశారు. కారును రోడ్డుపై నిలిపి మద్యం సేవిస్తూ, గట్టిగా అరుస్తూ బర్త్‌డే వేడుకలు చేసుకున్నారు. పలువురికి అసౌకర్యం కలిగేలా ప్రవర్తించారు. ఆ సమయంలో అటుగా వెళ్లిన పోలీసులు కౌశిక్ ఠాకూర్‌తోపాటు అతడి స్నేహితులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదుచేశారు. అలాగే అర్ధరాత్రి వరకు దుకాణాలు నిర్వహిస్తున్న కొత్తపేటలోని పిజ్జాహట్, వికాస్‌నగర్‌లోని పాన్‌షాప్ నిర్వాహకుడిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

మ్యాచ్‌లో 'పీఎం ఈజ్ కాంప్రమైజ్డ్' అన్న ప్లకార్డులు ప్రదర్శిస్తూ యూత్ కాంగ్రెస్ నాయకుల నిరసన

ట్రేడ్ డీల్‌కు వ్యతిరేకంగా నిరసన

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి) : ఇండియా-అమెరికా ట్రేడ్ డీల్ (వర్తక ఒప్పందం)కు వ్యతిరేకంగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్ఆర్‌హెచ్-కేకేఆర్ మ్యాచ్ సందర్భంగా ఉప్పల్ స్టేడియంలో శాంతియుత నిరసన తెలిపారు. 'పీఎం ఈజ్ కాంప్రమైజ్డ్' అని రాసిఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు. ఢిల్లీలో జరిగిన ఏఐ సమ్మిట్‌లో ప్రారంభమైన ఈ నిరసనను యూత్ కాంగ్రెస్ నాయకులు తెలంగాణలోనూ కొనసాగించారు. అయితే, పటిష్ట భద్రతా ఏర్పాట్లను దాటుకొని స్టేడియంలోకి వీరు ఎలా వచ్చారనే దానిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

చీటీల పేరుతో రూ.2కోట్లు స్వాహా!

● దంపతులపై బాధితుల ఫిర్యాదు

సురేశ్‌కుమార్, సౌజన్య దంపతులు (ఫైల్)

సరూర్‌నగర్, మే 3(ఆంధ్రజ్యోతి) : చీటీల పేరుతో పెద్దమొత్తంలో డబ్బు వసూలు చేసి, తిరిగి ఇవ్వకుండా ముఖం చాటేసిన దంపతులపై బాధితులు మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. బడంగ్‌పేట్‌లోని వైష్ణవికాలనీకి చెందిన సురేశ్‌కుమార్-సౌజన్య దంపతులు కొంతకాలంగా చీటీలు నిర్వహిస్తూ స్థానికులు, పరిచయస్తుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేశారు. చీటీ ఎత్తుకున్న వారికి డబ్బు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ వస్తున్నారు. నెల రోజుల నుంచి తమ డబ్బు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తున్నా బాధితులకు సాకులు చెబుతూ నెట్టుకొస్తున్నారు. ఓపిక నశించిన 26 మంది బాధితులు ఆదివారం మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారికి దాదాపు రూ.1.42కోట్లు ఇవ్వాల్సి ఉన్నట్టు ఫిర్యాదు ఆధారంగా పోలీసులు నిర్ధారించారు. ఇంకొంత మంది బాధితులు ఉన్నట్టు తెలుస్తోంది. వారందరు బయటకు వస్తే ఈ మొత్తం రూ.2కోట్లకు చేరవచ్చునని సమాచారం.

స్వదేశీ రక్షణ తయారీ బలోపేతం కోసం ఏరోస్పేస్ ఫాస్టెనర్స్

● డిఫెన్స్ సెక్రటరీ సంజీవ్‌కుమార్

మిధానీలో ఏరోస్పేస్ ఫాస్టెనర్స్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సంజీవ్‌కుమార్

చంపాపేట, మే 3(ఆంధ్రజ్యోతి) : కంచన్‌బాగ్ భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రముఖ రక్షణ రంగ సంస్థ మిశ్రా ధాతు నిగమ్(మిధానీ) లిమిటెడ్‌లో అత్యాధునిక ఏరోస్పేస్ ఫాస్టెనర్స్ నూతన ప్లాంట్‌ను భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ డిఫెన్స్ సెక్రటరీ సంజీవ్‌కుమార్ ఆదివారం మిధానీ సీఎండీ ఎస్‌వీఎస్ నారాయణమూర్తితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వదేశీ రక్షణ తయారీని బలోపేతం చేసేందుకు ఈ ప్లాంట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దశాబ్దాల లోహశాస్త్ర నైపుణ్యంతో కఠినమైన ఏరోస్పేస్ అవసరాలను తీర్చడానికి రూపొందించిన అత్యుత్తమ పనితీరుకు మిధానీ ప్రముఖ సంస్థగా స్థిరపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిధానీ డైరెక్టర్(ఫైనాన్స్) కె.మధుబాల, డైరెక్టర్(ప్రొడక్షన్, మార్కెటింగ్)పి.బాబు, సీవీఓ సూర్యారెడ్డి, జీఎం(మార్కెటింగ్, ఎస్‌బీడీ)ఎస్‌కే.త్రివేది, మిధాని సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము: నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in.
ఫోన్ : 0435-2432322. ఫ్యాక్స్ : 0435-2431746
CUB TRUST AND EXCELLENCE SINCE 1904

SARFAESI చట్టం 2002 క్రింద టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) మెస్సర్స్ ఉపోదయ ఇండస్ట్రీస్, ప్లాట్ నం.157, సర్వే నం. 229 నుండి 246, టి.ఎన్ రెడ్డి నగర్, చెర్లపల్లి గ్రామం, ఘట్కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500051 మరియు మెస్సర్స్ ఉపోదయ ఇండస్ట్రీస్, ప్లాట్ నం.156/ఎ, ఐడిఏ ఫేజ్-II చెర్లపల్లి, హైదరాబాద్-500051, నం.2) శ్రీమతి రేణుక ఇంజా, తండ్రి స్వర్గీయ ఇంజ నర్సింహ, నం.3-10-1/779, మల్లాపూర్, నెహ్రూ నగర్, కాప్రా, హైదరాబాద్-500062, నం.3) శ్రీ హరి ఇంజా, తండ్రి స్వర్గీయ ఇంజ నర్సింహ, నం.3-10-1/779, మల్లాపూర్, నెహ్రూ నగర్, కాప్రా, హైదరాబాద్-500062, నం.4) శ్రీమతి రుద్రరాజ్ లక్ష్మీ అలియాస్ రుద్రరాజు లక్ష్మీ, భర్త ఆర్.సత్యనారాయణ రాజు, ఇ.నం.2-20-2/215, గణేష్ నగర్, ఉప్పల్, రంగారెడ్డి, తెలంగాణ-500039 నుండి 29-04-2026 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయితో కలిపి 28-04-2026 నాటికి రూ. 37,65,930/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల అరవై ఐదు వేల తొమ్మిది వందల ముప్పై మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి/ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే టెండరు- సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూల్-ఎ: (శ్రీమతి రుద్రరాజ్ లక్ష్మీ అలియాస్ రుద్రరాజు లక్ష్మీ, భర్త ఆర్. సత్యనారాయణ రాజుకు చెందిన ఆస్తి) తెలంగాణ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం, ఉప్పల్ కలాన్ గ్రామం & పురపాలక సంఘం, స్వరూప్ నగర్ వద్ద గల సర్వే నం.22 భాగంలో విస్తీర్ణం 244 చ.గ.లు లేదా 204 చ.మీ.లు గల ప్లాట్ నం.215, ఇ.నం. 2-20-2/215 గల నివాసిత ఇల్లు యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్రస్తుత పొట్టి ఫారం, దక్షిణం: 40 అడుగుల వెడల్పు రోడ్, తూర్పు: ప్లాట్ నం.216, పశ్చిమం: ప్లాట్ నం.214.

రిజర్వు ధర: రూ. 1,68,00,000/-
(రూపాయలు ఒక కోటి అరవై ఎనిమిది లక్షలు మాత్రమే)

వేలం వివరాలు

టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీ:	ప్రదేశం
09-06-2026	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, హబ్సిగూడ శాఖ, నం.1-7-23/2బి, గ్రౌండ్ ఫ్లోర్, వీధి నం.8, హబ్సిగూడ, లెజెండ్ అపార్ట్‌మెంట్స్‌కు ఎదురు లేన్, హబ్సిగూడ, హైదరాబాద్-500007, సెల్ నం.లు: 9384811332, 8925947547, 8925864102

టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, హబ్సిగూడ శాఖ, నం.1-7-23/2బి, గ్రౌండ్ ఫ్లోర్, వీధి నం.8, హబ్సిగూడ, లెజెండ్ అపార్ట్‌మెంట్స్‌కు ఎదురు లేన్, హబ్సిగూడ, హైదరాబాద్-500007 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డరు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు సెల్ నం.లు: 9384811332, 8925947547, 8925864102లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేదీ : 02.05.2026 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

पंजाब नैशनल बैंक
పంజాబ్ నేషనల్ బ్యాంక్
...the name you can BANK upon !

SAMB చెన్నై, 4వ అంతస్తు, పిఎన్‌బి టవర్స్, 46-49/ నం.46-49, రోయపెట్ట హై రోడ్, చెన్నై-14.
ఫోన్: 28112261-90 ; ఇ-మెయిల్: zs8341@pnb.bank.in

ఆస్తి అమ్మకం కొరకు ఇ-వేలం బహిరంగ ప్రకటన

స్థిరాస్తుల అమ్మకం కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద సాధారణ ప్రజలకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. దిగువ పేర్లు కలిగిన రుణగ్రహీత(లు) మరియు తనఖాదారు(ల) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావలసిన బకాయి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్లకు తనఖా పెట్టబడిన / చార్జ్ చేయబడిన, సెక్యూర్డ్ క్రెడిటార్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడినట్టి దిగువ వివరించిన స్థిరాస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది" మరియు "ఏది అక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన 08.06.2026న విక్రయించబడునని ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు / తనఖాదారు(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

రుణగ్రహీత/ తనఖాదారు/ ప్రమోటర్ల పేరు మరియు చిరునామా: (1) మెస్సర్స్ ఘన్‌శ్యామ్‌దాస్ జెమ్స్ & జువెల్స్, సి-1, మయూర్ కుశల్ కాంప్లెక్స్, చర్మాస్ ప్రక్కన, అబిడ్స్ రోడ్, హైదరాబాద్ - 500001; (2) శ్రీ బాల్‌కిషన్ అగర్వాల్, సి-1, మయూర్ కుశల్ కాంప్లెక్స్, చర్మాస్ ప్రక్కన, అబిడ్స్ రోడ్, హైదరాబాద్ - 500001; (3) శ్రీ వినయ్‌కుమార్, సి-1, మయూర్ కుశల్ కాంప్లెక్స్, చర్మాస్ ప్రక్కన, అబిడ్స్ రోడ్, హైదరాబాద్ - 500001; (4) శ్రీమతి శాంతాబాయి, సి-1, మయూర్ కుశల్ కాంప్లెక్స్, చర్మాస్ ప్రక్కన, అబిడ్స్ రోడ్, హైదరాబాద్ - 500001; (5) శ్రీమతి పరిమిలాబాయి, సి-1, మయూర్ కుశల్ కాంప్లెక్స్, చర్మాస్ ప్రక్కన, అబిడ్స్ రోడ్, హైదరాబాద్ - 500001; (6) శ్రీ అజయ్‌కుమార్, సి-1, మయూర్ కుశల్ కాంప్లెక్స్, చర్మాస్ ప్రక్కన, అబిడ్స్ రోడ్, హైదరాబాద్ - 500001; (7) శ్రీ సంజయ్ అగర్వాల్, సి-1, మయూర్ కుశల్ కాంప్లెక్స్, చర్మాస్ ప్రక్కన, అబిడ్స్ రోడ్, హైదరాబాద్ - 500001

బకాయి మొత్తం: 31.03.2026 నాటికి రూ.197,77,60,470/- (రూపాయలు నూట తొంభై ఏడు కోట్ల డెబ్బై ఏడు లక్షల అరవై వేల నాలుగు వందల డెబ్బై మాత్రమే). U/S 13(2) డిమాండ్ ప్రకటన జారీచేయబడిన తేదీ: 18.04.2012. U/S 13(4) స్వాధీనతా ప్రకటన జారీచేయబడిన తేదీ: 08.08.2012

సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు: శ్రీ బాల్‌కిషన్ అగర్వాల్ తండ్రి (స్వర్గీయ) శ్రీ ఘన్‌శ్యామ్‌దాస్‌కు చెందిన గగన్‌మహల్ కాలనీ, దోమలగూడ, హైదరాబాద్ - 500029 వద్దగల 582 చ.గజాలు లేదా 500.92 చ.మీటర్లలో కవర్ చేయబడిన మున్సిపల్ నం.1-2-593/17 కలిగిన రెండంతస్తుల భవనం ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: రోడ్, దక్షిణం: భవనం నం.1-2-593-/17 భాగం, తూర్పు: 30 అ. వెడల్పు రోడ్. పశ్చిమం: ప్లాట్ నం.18

రిజర్వు ధర : రూ. 8,40,00,000/-	బయానా: రూ.84,00,000/-	బిడ్ పెంపుదల: రూ. 5,00,000/-

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాల వివరాలు:- లేవు

ఇ-వేలం తేదీ మరియు ఇ-వేలం సమయం: తేదీ: 08.06.2026 ఉ. 11.00 గం. - సా.04.00 గం.

బయానా జమ చేయుటకు చివరి తేదీ:	అధీకృత అధికారి ముందస్తు అనుమతితో ఆస్తి తనిఖీ:- 25.05.2026
06.06.2026న లేదా ఆలోగా సా.5.00 గం. వరకు	

సంప్రదించవలసిన అధికారి: శ్రీ బివిఎస్ చంద్రశేఖర్ ఆచల్లా, చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి, మొబైల్ నం.8328235168

నియమ నిబంధనలు: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లో నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా అమ్మకం ఉంటుంది మరియు తదుపరి నిబంధనలు దిగువ విధంగా ఉన్నాయి: (1) ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది" మరియు "ఏది అక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడుచున్నవి. (2) ఇందులో పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు అధీకృత అధికారి ఉత్తమ సమాచారం మేరకు తెలియజేయబడినవి. కాని ఈ ప్రకటనలో ఏదైనా లోపం, తప్పు, లేదా మరచిపోయిన వాటికి అధీకృత అధికారి జవాబుదారీ కాదు. (3) అమ్మకం https://www.baanknet.com వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన ఇ-ప్లాట్‌ఫామ్ ద్వారా 08-06-2026న ఉ.11.00 నుండి సా.4.00 గం. వరకు నిర్వహించబడును. (4) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు https://www.baanknet.com & www.pnbindia.in చూడగలరు.

SARFAESI చట్టం 2002లోని రూల్ 8(6) & రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేదీ: 04.05.2026 సం/- చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్

ఆంధ్రజ్యోతి Daily CLASSIFIEDS
FLAT FOR SALE
★ GUDIMALKAPUR, Mehdipatnam, SSVG Complex 3BHK, 2nd Floor, 1900Sft. 60Ft. Main Road 95 Lakhs. Cont. S.K.G.U. Real-Estate. Ph: 8555034270/ 9949589923 AJH-15843

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ADVT
క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
99859 21380, 99859 21386 97036 18806